పల్నాడు జిల్లా కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో డిఎస్పి ఇన్స్ పెక్షన్… | 1

నారద వర్తమాన సమాచారం

కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో డిఎస్పి ఇన్స్ పెక్షన్

కారంపూడి

కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం గురజాల డీఎస్పీ జగదీష్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. అనంతరం డీస్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సాధారణ తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ ప్రజలతో పోలీసు సిబ్బంది కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండలన్నారు. ఈ కార్యక్రమం లో కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.వీ . శ్రీనివాసరావు , కారంపూడి ఎస్సై టీ. వాసు, రెంటచింత ఎస్సై టీహెచ్. నాగార్జున కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, కారంపూడి పోలీస్ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.